కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

పురుష సూక్తము

- భావార్థముతో -

శ్రీరస్తు

ఋగ్వేదం - 10.8.90

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

శ్రీ బ్రహ్మ సూక్తమ్

01. ఓం బ్రహ్మజజ్ఞానం ప్రథమం పురస్తాత్।
వి సీమతః సురుచో వేన ఆవః।
స బుధ్నియా ఉపమా అస్య విష్ఠాః।
సతశ్చ యోనిమసతశ్చ వివః॥

02. పితా విరాజామృషభో రయీణామ్।
అన్తరిక్షం విశ్వరూప ఆవివేశ।
తమర్కైరభ్యర్చన్తి వత్సమ్।
బ్రహ్మ సన్తం బ్రహ్మణా వర్ధయన్తః॥

03. బ్రహ్మ దేవానజనయత్। బ్రహ్మ విశ్వమిదం జగత్।
బ్రహ్మణః క్షత్రం నిర్మితమ్। బ్రహ్మ బ్రాహ్మణ ఆత్మనా॥

04. అన్తరస్మిన్నిమే లోకాః। అన్తర్విశ్వమిదం జగత్।
బ్రహ్మైవ భూతానాం జ్యేష్ఠమ్। తేన కోఽర్హతి స్పర్ధితుమ్॥

05. బ్రహ్మన్ దేవాస్త్రయస్త్రిగ్ంశత్। బ్రహ్మన్నిన్ద్ర ప్రజాపతీ।
బ్రహ్మన్ హ విశ్వా భూతాని। నావీ వాన్తః సమాహితా॥

06. చతస్ర ఆశాః ప్రచరన్త్వగ్నయః।
ఇమం నో యజ్ఞం నయతు ప్రజానన్।
ఘృతం పిన్వన్నజరగ్ం సువీరమ్।
బ్రహ్మ సమిద్భవత్యాహుతీనామ్॥

- - - = - - -

Kiron Type Institute

శ్రీ పురుషసూక్తమ్ - భావార్థముతో -

వేదమంత్రాలలో ప్రధానమైనది పురుషసూక్తమ్.

(పురుషుడంటే భగవంతుడు. భగవంతుని మహాత్మ్యాన్ని కీర్తించే సూక్తం ఇది. దీన్ని పఠించడం వల్ల శుభం చేకూరుతుందని విశ్వసిస్తారు. పురుష సూక్తం ఒక పరిపూర్ణ శాస్త్రం.)

శాంతి మంత్రం: హరిః ఓం॥

తచ్ఛం యోఽరా వృణీమహే। గాతుం యజ్ఞాయ।
గాతుం యజ్ఞపతయే। దైవీః స్వస్తిరస్తు నః।
స్వస్తిర్మానుషేభ్యః। ఊర్ధ్వం జిగాతు భేషజమ్।
శం నో అస్తు ద్విపదే। శం చతుష్పదే।
ఓం శాంతిః శాంతిః శాంతిః

ఎవరు మంగళకరాన్ని అనుగ్రహిస్తారో ఆ భగవంతుని ప్రార్థిస్తాం. యజ్ఞం సవ్యంగా పరిసమాప్తమవ ప్రార్థిస్తాం. యజ్ఞం నిర్వర్తించేవారికై ప్రార్థిస్తాం. మనకు దేవతలు శుభం చేయుగాక. మానవులందరికీ మేలు జరుగుగాక. చెట్టుచేమలు ఊర్ధ్వముఖంగా పెరుగుగాక. మనవద్ద వసిస్తున్న ద్విపద జీవులకు మంగళకర మవుగాక. చతుష్పాద జీవులకు మేలు జరుగుగాక.

ఈ పురుష సూక్తంలో రెండు సృష్టులు చెప్పబడినవి।

01.పూర్వ సృష్టి , 02. ఉత్తర సృష్టి .

ముందుగా భగవంతుని మహిమ కీర్తింపబడుచున్నది।

01. ఓం సహస్ర శీర్షా పురుషః। సహస్రాక్షః సహస్రపాత్।
స భూమిం విశ్వతో వృత్వా। అత్యతిష్ఠద్దశాఙ్గులమ్॥

భగవంతుడు వేలాది తలలు గలవాడు. వేలాది కన్నులు గలవాడు. వేలాది పాదములు గలవాడు. - భూమండలం అంతటా వ్యాపించి అతిక్రమించివున్నాడు. పది అంగుళాలు (హృదయంలో) అధిగమించి నిలిచాడు.

02. పురుష ఏవేదగ్ం సర్వమ్। యద్భూతం యచ్చ భవ్యమ్।
ఉతామృతత్వ స్యేశానః। యదన్నే నాఽతిరోహతి॥

మునుపు ఏది ఉన్నదో, ఇక ఏది రాబోతున్నదో సమస్తం భగవంతుడే. మరణం లేని ఉన్నత స్థితికి అధిపతి అయినవాడూ ఆయనే. ఎందుకంటే ఆయనే ఈ జడ ప్రపంచాన్ని అతిక్రమించినవాడు కనుక.

03. ఏతావానస్య మహిమా। అతో జ్యాయాగ్శ్చ పూరుషః।
పాదోఽస్య విశ్వా భూతాని। త్రిపాదస్యాఽమృతం దివి॥

ఇక్కడ కానవస్తున్నదంతా భగవంతుని (అగ్ని నుంచి వేడి, నీరు నుంచి చల్లదనం...) మహిమే. కాని ఆ భగవంతుడు వీటికంటే శ్రేష్ఠుడు. (కానవస్తున్నవన్నీ) ఉద్భవమైనవన్నీ ఆయనలోని పావుభాగం మాత్రమే. మిగిలిన ఆయన ముప్పాతిక భాగం వినాశనంలేని గగనంలో ఉంది.

"పూర్వ సృష్టి" గురించి తెలుసుకుందాం. భగవంతుడు
తనను ప్రపంచంగాను, అనేక ప్రాణులగాను సృష్టించుకున్నాడు.

04. త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః।
పాదోఽస్యేహాఽఽభవాత్పునః।
తతో విష్వఙ్ వ్యక్రామత్। సాశనానశనే అభి॥

భగవంతుని ముప్పాతిక భాగం పైన (ఆకాశంలో) నెలకొని ఉంది. తక్కిన పావు భాగం యీ ప్రపంచంగా ఆవిర్భవించింది. తరువాత ఆయన ప్రాణుల; జడపదార్థాలన్నిటిలో జొరబడి వ్యాపించాడు.

05. తస్మాద్విరాడజాయత। విరాజో అధి పూరుషః।
స జాతో అత్యరిచ్యత। పశ్చాద్భూమి మథో పురః॥

ఆ ఆదిపురుషుని నుండి బ్రహ్మాండం సముద్భవించింది. బ్రహ్మాడంతో పాటు బ్రహ్మ ఆవిర్భవించి సర్వత్రా వ్యాపించాడు. తదనంతరం ఆయన భూమిని సృజి(సృష్టి)ంచాడు. ఆ పిదప ప్రాణులకు శరీరాలను సృష్టించాడు.

"ఉత్తర సృష్టి" గురించి తెలుసుకుందాం. ఆ ప్రాణులు జీవింప ఆహారంవంటి ఇతర పదార్థాలుగా పరిణమించాడు.

06. యత్పురుషేణ హవిషా। దేవా యజ్ఞమతన్వత।
వసంతో అస్యాఽఽసీదాజ్యమ్। గ్రీష్మ ఇధ్మశ్శరద్ధవిః॥

భగవంతుణ్ణి ఆహుతి వస్తువుగా చేసుకొని దేవతలు నిర్వర్తించిన యజ్ఞానికి... వసంతకాలం నెయ్యిగాను, గ్రీష్మకాలం వంట చెరుకుగాను, శరత్కాలం నైవేద్యంగాను అయినవి.

07. సప్తాస్యాఽఽసన్పరిధయః। త్రిః సప్త సమిధః కృతాః।
దేవా యద్యజ్ఞం తన్వానాః। అబధ్నన్పురుషం పశుమ్॥

ఈ యజ్ఞానికి పంచభూతాలు, రాత్రి, పగలు కలిసి; ఏడూ పరిధులైనవి. (21)ఇరవై ఒక్క తత్త్వాలు సమిధలు అయినాయి. దేవతలు యాగాన్ని ఆరంభించి "బ్రహ్మను" "హోమపశువుగా" కట్టారు.

"యజ్ఞం" ప్రారంభమవుతుంది

08. తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్। పురుషం జాత మగ్రతః।
తేన దేవా అయజంత। సాధ్యా ఋషయశ్చ యే॥

మొదట ఉద్భవించిన ఆ యజ్ఞ పురుషుడైన బ్రహ్మ పై నీళ్ళు చల్లారు. తరువాత దేవతలూ, సాధ్యులూ, ఋషులూ ఎవరెవరున్నారో (ఆ యావన్మందీ) వారందరూ యాగాన్ని కొనసాగించారు.

09. తస్మాద్యజ్ఞాత్సర్వహుతః। సంభృతం పృషదాజ్యమ్।
పశూగ్ం,స్తాగ్ం,శ్చక్రే వాయవ్యాన్। అరణ్యాన్గ్రామ్యాశ్చ యే॥

ప్రపంచ యజ్ఞమైన ఆ యాగం నుండి పెరుగు కలిసిన నెయ్యి ఉద్భవించింది. పక్షులను; జింక, పులి వంటి వన్యమృగాలను, పశువువంటి సాధుమృగాలను బ్రహ్మ సృ(జిం)ష్టించాడు.

10. తస్మాద్యజ్ఞాత్సర్వహుతః। ఋచః సామాని జజ్ఞిరే।
ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్। యజుస్తస్మా దజాయత॥

ప్రపంచ యజ్ఞమైన ఆ యాగంలో నుండి ఋగ్వేద మంత్రాలూ, సామవేద మంత్రాలూ ఉద్భవించాయి. గాయత్రీ ప్రభృత చంధస్సులూ ఉద్భవించాయి. దాని నుండే యజుర్వేదం సముద్భవించింది.

11. తస్మాదశ్వా అజాయంత। యే కే చోభయాదతః।
గావో హ జజ్ఞిరే తస్మాత్। తస్మాజ్జాతా అజావయః॥

అందులో నుండే గుర్రాలూ, రెండు వరుసల దంతాలు కలిగిన మృగాలూ ఉద్భవించాయి. అందులో నుండే పశువులూ, గొర్రెలూ, గేదెలూ కూడా ఉత్పన్నమైనవి.

12. యత్పురుషం వ్యదధుః। కతిధా వ్యకల్పయ౯(న్)।
ముఖం కిమస్య కౌ బాహూ। కావూరూ పాదావుచ్యేతే॥

బ్రహ్మను దేవతలు బలియిచ్చినప్పుడు ఆయనను ఏఏ రూపాలుగా చేశారు? ఆయన ముఖం ఏదిగా అయింది? చేతులుగా ఏది చెప్పబడింది? తొడలుగా, పాదాలుగా ఏవి చెప్పబడ్డాయి?

13. బ్రాహ్మణోఽస్య ముఖమాసీత్। బాహూ రాజన్యః కృతః।
ఊరూ తదస్య యద్వైశ్యః। పద్భ్యాగ్ం శూద్రో అజాయత॥

ఆయన ముఖం బ్రాహ్మణుడిగా అయింది. చేతులు క్షత్రియుడిగా అయింది. ఆయన తొడలు వైశ్యునిగా అయింది. ఆయన పాదాల నుండి శూద్రుడు ఉద్భవించాడు.

14. చంద్రమా మనసో జాతః। చక్షోః సూర్యో అజాయత।
ముఖాదింద్ర శ్చాగ్నిశ్చ। ప్రాణాద్వాయు రజాయత॥

మనస్సు నుండి చంద్రుడు ఉద్భవించాడు. కంటి నుండి సూర్యుడు; ముఖం నుండి ఇంద్రుడు, అగ్ని ఉద్భవించారు. ప్రాణం నుండి వాయువు ఉత్పన్నమైనాడు.

15. నాభ్యా ఆసీదంతరిక్షమ్। శీర్ష్ణో ద్యౌః సమవర్తత।
పద్భ్యాం భూమిర్దిశః శ్రోత్రాత్। తథా లోకాగ్ం అకల్పయన్॥

నాభి నుండి అంతరిక్షం ఉద్భవించింది. శిరస్సు నుండి స్వర్గం సముద్భవించింది. పాదాల నుండి భూమి, చెవి నుండి దిశలు ఉత్పన్నమైనాయి. అట్లే సమస్త లోకాలు ఉద్భవించాయి.

16.వేదాహమేతం పురుషం మహాంతమ్।
ఆదిత్యవర్ణం తమసస్తు పారే।
సర్వాణి రూపాణి విచిత్య ధీరః।
నామాని కృత్వాఽభివదన్ యదాస్తే॥

సమస్త రూపాలను సృష్టించి, పేర్లనూ కూర్చి ఏ భగవంతుడు క్రియాశీలుడై ఉన్నాడో అట్టి (రెండవ పంక్తి అర్థం) మహిమాన్వితుడూ, సూర్యునిలా ప్రకాశించేవాడూ, అంధకారానికి సుదూరుడూ అయిన భగవంతుని నేను తెలుసుకున్నాను. (మొదటి పంక్తి అర్థం)

భగవంతుని తెలుసుకున్నందున, పొందినందున - ఏం లభిస్తుంది?

17.ధాతా పురస్తాద్యముదాజహార।
శక్రః ప్రవిద్వాన్ ప్రదిశ శ్చతస్రః।
తమేవం విద్వా నమృత ఇహ భవతి।
నాఽన్యః పంథా అయనాయ విద్యతే॥

ఏ భగవంతుని బ్రహ్మ ఆదిలో పరమాత్మగా దర్శించి తెలిపాడో, ఇంద్రుడు నాలుగు దిశలలో యావత్తు చక్కగా చూశాడో, ఆయనను యిలా గ్రహించినవాడు ఇక్కడే, అంటే యీ జన్మలోనే ముక్తుడవుతాడు. మోక్షానికి మరో మార్గం లేదు.

18. యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాః।
తాని ధర్మాణి ప్రథమాన్యాసన్।
తే హ నాకం మహిమానః సచంతే।
యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

దేవతలు యీ యజ్ఞం ద్వారా భగవంతుని ఆరాధించారు. అవి ప్రప్రథమ ధర్మాలుగా రూపొందాయి. ప్రారంభంలో ఎక్కడ యజ్ఞం ద్వారా భగవంతుణ్ణి ఆరాధించిన సాధ్యులూ, దేవతలూ వసిస్తూన్నారో, ధర్మాన్ని ఆచరించే మహాత్ములు ఆ ఉన్నత లోకాన్ని ప్రాప్తించుకుంటారు.

ఇంతవరకూ చూసిన 18 మంత్రాలతో పురుషసూక్తం పూర్తవుతుంది. కాని దక్షిణాదిలో సామాన్యంగా పురుషసూక్తాన్ని ఉత్తర నారాయణం, నారాయణ సూక్తం, విష్ణు సూక్తాల మొదటి మంత్రంతో కలిపి పారాయణ చేస్తారు. అందుచేత వాటిని పొందుపరుస్తున్నాను.

ఉత్తర నారాయణ భాగం పురుషసూక్త భావాన్ని క్లుప్తంగా తెలుపుతుంది.

01. అద్భ్యః సంభూతః పృథివ్యై రసాచ్చ।
విశ్వకర్మణః సమవర్తతాధి।
తస్య త్వష్టా విదధ ద్రూపమేతి।
తత్పురుషస్య విశ్వమాజా న మగ్రే।

నీటి నుండి, భూసారాంశము నుండి ప్రపంచం ఉద్భవించింది. ప్రపంచాన్ని సృష్టించిన భగవంతుని నుండి శ్రేష్ఠుడైన బ్రహ్మ ఉద్భవించాడు. భగవంతుడు ఆ బ్రహ్మ (14 లోకాలు నిండిన) రూపాన్ని చక్కదిద్ది దాన్లో వ్యాపించివున్నాడు. బ్రహ్మ యొక్క యీ ప్రపంచ రూపు సృష్టి ఆదిలో ఉద్భవించింది.

02. వేదాహమేతం పురుషం మహాంతమ్।
ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్।
తమేవం విద్వానమృత ఇహ భవతి।
నాన్యః పంథా విద్యతేఽయనాయ।

మహిమాన్వితుడూ, సూర్యునిలా ప్రకాశమానుడూ, అంధకారానికి సుదూరుడూ అయిన భగవంతుని నేను ఎరుగుదును. ఆయనను యిలా (తెలుసుకునినవాడు) గ్రహించినవాడు ఇక్కడే అంటే యీ జన్మలోనే ముక్తుడవుతాడు. (ముక్తికి) మోక్షానికి మరో దారి లేదు.

ఒక వ్యక్తి ముక్తిని, భగవంతుని ఎందుకు ఆకాంక్షించాలి?

03. ప్రజాపతిశ్చరతి గర్భే అంతః।
అజాయమానో బహుధా విజాయతే।
తస్య ధీరాః పరిజానంతి యోనిమ్।
మరీచీనాం పద మిచ్ఛంతి వేధసః॥

భగవంతుడు ప్రపంచంలో క్రియాశీలుడై (వరలుతున్నాడు) తిరుగుతున్నాడు. జన్మలేని వాడుగా ఉంటూనే ఆయన అనేక రూపాలతో ఉద్భవిస్తున్నాడు. ఆయన నిజస్వరూపాన్ని మహాత్ములు చక్కగా ఎరుగుదురు. బ్రహ్మ వంటి వారు సైతం మరీచి మొదలైన మహాత్ముల పదవిని ఆకాంక్షిస్తున్నారు.

04. యో దేవేభ్య ఆతపతి। యో దేవానాం పురోహితః।
పూర్వో యో దేవేభ్యో జాతః। నమో రుచాయ బ్రాహ్మయే॥

ఎవరు దేవతలకు తేజస్సుగా వెలుగొందుతున్నాడో; దేవతల గురువుగా భాసిస్తున్నాడో, దేవతల కంటే పూర్వమే ఉద్భవించాడో, ఆ ప్రకాశమానుడైన భగవంతునికి నమస్కారము.

05. రుచం బ్రాహ్మం జనయంతః। దేవా అగ్రే తదబ్రువ౯(న్)।
యస్త్వైవం బ్రాహ్మణో విద్యాత్। తస్య దేవా అసన్ వశే॥

భగవంతుని గురించిన సత్యాన్ని తెలిపేటప్పుడు దేవతలు ఆదిలో దానిని గురించి యిలా అన్నారు. "భగవంతుణ్ణి అన్వేషించేవారు ఎవరైనప్పటికీ ఇలా తెలుసుకున్నాడంటే అతడికి దేవతలు వశవర్తులై ఉంటారు."

06. హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్,న్యౌ। అహోరాత్రే పార్శ్వే।
నక్షత్రాణి రూపమ్। అశ్వినౌ వ్యాత్తమ్।

(లజ్జాస్వరూపిణియైన)సిగ్గుతో ఉన్న (హ్రీ)భూదేవి, సిరులకు (ఆలవాలమైన) నెలవైన లక్ష్మీదేవి నీ అర్ధాంగినులు. (రేయింబవళ్ళు నీ పార్శ్వాలు) రాత్రి, పగలు అనే

కాలము నీలో రెండు భాగాలు. నక్షత్రాలు నీ దివ్య రూపం. అశ్వనీదేవతలు నీ (వికసిత వదనం) చిరునవ్వుతో ఉన్న ముఖారవిందం.

07. ఇష్టం మనిషాణ। అముం మనిషాణ। సర్వం మనిషాణ॥

ఓం భగవంతుడా! మేం కోరుకున్న దానిని ప్రసాదించి కరుణించు. ఈ ప్రపంచ సుఖాన్ని ఇచ్చి మమ్ము కరుణించు. ఇహపరాలలో సమస్తాన్ని ప్రసాదించి కరుణించు.

జీవితాన్ని ఒక మహాయజ్ఞంగా, యాగంగా వేదకాల ఋషులు పరిగణించారు. ఆ యజ్ఞం సదా చక్కగా జరగడానికైన పార్థనామంత్రం ఇది. సృజింపబడిన సమస్తమూ యజ్ఞ వస్తువే. వాటి ప్రతిదాని మంగళంకోసం యీ (తరువాత) మంత్రం ప్రార్థిస్తుంది.

08. ఓమ్ తచ్ఛంయోరావృణీమహే। గాతుం యజ్ఞాయ।
గాతుం యజ్ఞపతయే। దైవీ స్వస్తిరస్తు నః।

ఎవరు మంగళకరాన్ని అనుగ్రహిస్తారో ఆ భగవంతుని ప్రార్థిస్తాం. యజ్ఞం సవ్యంగా పరిసమాప్తమవ్వాలని ప్రార్థిస్తాం. యజ్ఞం నిర్వర్తించేవారికై ప్రార్థిస్తాం. మనకు దేవతలు శుభం చేయుదురుగాక.

09. స్వస్తిర్మానుషేభ్యః। ఊర్ధ్వం జిగాతు భేషజమ్।
శం నో అస్తు ద్విపదే। శం చతుష్పదే॥

మానవులందరిలో మంచితనం ప్రబలంగా ఉండునుగాక. చెట్టుచేమలు ఊర్ధ్వముఖంగా పెరుగుగాక. మన వద్ద వసిస్తున్న ద్విపద జీవులకు మంగళకర మవుగాక. చతుష్పాద జీవులకు మేలు జరుగుగాక!

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః॥ హరిః ఓమ్ ॥

శరీరానికి, మనసుకు, ఆత్మకు శాంతి కలుగుగాక.

-- ఇతి శ్రీ పురుషసూక్తం సంపూర్ణమ్ --

భాగ్య సూక్తమ్

01. ఓం ప్రాతరగ్నిం ప్రాతరిన్ద్రగ్ం హవామహే ప్రాతర్మిత్రావరుణా ప్రాతరశ్వినా।
ప్రాతర్భగం పూషణం బ్రహ్మణస్పతిం ప్రాతస్సోమముత రుద్రగ్ం హువేమ॥

02. ప్రాతర్జితం భగముగ్రగ్ం హువేమ వయం పుత్రమదితేర్యో విధర్తా।
ఆద్ధ్రశ్చిద్యం మన్యమానస్తురశ్చిద్రాజా చిద్యం భగం భక్షీత్యాహ॥

03. భగప్రణేతర్భగ సత్యరాధో భగేమాం ధియముదవ దదన్నః।
భగ ప్రణో జనయ గోభిరశ్వైర్భగ ప్రనృభిర్నృవన్తస్స్యామ॥

04. ఉతేదానీం భగవన్తస్స్యామోత ప్రపిత్వ ఉత మధ్యే అహ్నామ్।
ఉతోదితా మఘవన్థ్సూర్యస్య వయం దేవానాగ్ం సుమతౌ స్యామ॥

05. భగ ఏవ భగవాగ్ం అస్తు దేవాస్తేన వయం భగవన్తస్స్యామ।
తం త్వా భగ సర్వ ఇజ్జోహవీమి స నో భగ పుర ఏతా భవేహ॥

06. సమధ్వరాయోషసో నమన్త దధిక్రావేవ శుచయే పదాయ।
అర్వాచీనం వసువిదం భగం నో రథమివాऽశ్వా వాజిన ఆవహన్తు॥

07. అశ్వావతీర్గోమతీర్న ఉషాసో వీరవతీస్సదముచ్ఛన్తు భద్రాః।
ఘృతం దుహానా విశ్వతః ప్రపీనా యూయం పాత స్వస్తిభిస్సదా నః॥

08. యో మాऽగ్నే భాగినగ్ం సన్తమథాభాగం చికీర్షతి।
అభాగమగ్నే తం కురు మామగ్నే భాగినం కురు॥

-- ఓం శాంతిః శాంతిః శాంతిః --



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)